




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 344 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 18 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 344 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 18 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## రసిక బాబు కథలు




- ➡ జర్నలిజం ముసుగులో బ్రోతల్ వ్యాపారం
- ➡ తన వారపత్రికకు గత నెలలో పి.జి.ఆర్.ఐ రిజిస్ట్రేషన్
- ➡ గత ఐదు సంవత్సరాలుగా ఏటువంటి అనుమతులు లేకుండా నడుపుతూ...(పీడీఎఫ్ మాత్రమే ప్రింట్ మాత్రం లేదులేండి) అధికారులను ప్రక్క దోవ పట్టించిన రసిక బాబు యవ్వరం మా పాఠకుల కోసం వివరంగా...
- ➡ రసిక బాబు అండ్ కో గత ఐదు సంవత్సరాల గా ఎవరెవరిని ఎలా జర్నలిజం ముసుగులో వంచించింది వివరంగా...
- ➡ రసిక బాబు పై ఎస్సీ ఎస్టీ అట్రాసీటీ కేసును..? పోలీసు బాసులు ఎందుకు నీరుగార్చుతున్నారు..!

- పోలీసు అధికారులు అంతా రసిక బాబుకు స్నేహితులంటా..?
- రాజకీయ, అధికార సంబంధాలు అతన్ని కాపాడుతున్నాయా?
- ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినా, రసిక బాబు పై ఏందుకు కేసు నమోదు చెయ్యలోదో..?
- బాధితులు తమను రసిక బాబు కబంధహస్తాల నుంచి కాపాడాలని వేడుకోలు
- కొత్తగా పోలీసు బ్రోకర్ గా అవతారం

వివరాలు 2లో..

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కేంద్రంగా జర్నలిస్టుగా ముసుగేసుకుని గత 5 సంవత్సరాలుగా రసిక రాజు ఓ నేర సామ్రాజ్యమే నిర్వహిస్తున్నాట్లు విశ్వసనీయ సమాచారం ఈ నేర సామ్రాజ్యనికి స్థానికం గా ఉన్న కొంతమంది పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని...అలాగే స్థానిక అధికార నాయకుడి పి.ఏ కూడా తన బిజినెస్ లో పార్టనర్ గా ఉన్నడని విశ్వాసనీయ సమాచారం. ఒక లోకల్ దిన పత్రిక ఎడిటర్ ను అంటూ ఇప్పటివరకు ఆ పత్రికకు ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేవు గత నెలలోనే వార పత్రికగా రిజిష్ట్రేసన్ వచ్చింది.రసిక బాబు చేస్తున్న దురాగతాలు రోజు రోజుకు పెరిగిపోతుందటంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ ప్రత్యేక రిపోర్ట్ , తాడేపల్లి గూడెం, ఆగస్టు17:





## ఈ రాత్రికి ఢిల్లీ వెళుతున్న మంత్రి నారా లోకేశ్...

### నేడు కేంద్రమంత్రులతో వరుస భేటీలు

- రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై ప్రధానంగా చర్చ
- సెమీకండక్టర్ యూనిట్ కేటాయించినందుకు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు
- గడ్కరీ, జైశంకర్ సహా ఆరుగురు కీలక మంత్రులతో భేటీ

రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించేం దుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈరోజు రాత్రి ఆయన హస్తినకు బయలుదేర నుండగా, సోమవారం నాడు ఆరుగురు కీలక కేంద్ర మంత్రులతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం కల్పించడం, కొత్త ప్రతిపాదనలు అందజేయడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుం ది. వివరాల్లోకి వెళితే, సోమవారం జరగనున్న ఈ భేటీల్లో భాగంగా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్,

వివరాలు 2 లో

## జగన్ కు సవాళ్లు విసిరారు... గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

- అనంతపురం ఎమ్మెల్యే, ఎన్టీఆర్ ఫ్యాన్స్ మధ్య వివాదం
- రోజా స్పందన
- అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపలేరంటూ వ్యాఖ్యలు



హైదరాబాద్ పెన్ పవర్:టాలీవుడ్ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయన నటించిన వార్-2 సినిమా ఎలా ఆడుతుందో చూస్తామని అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించినట్టుగా వార్తలు రావడం... దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ భగ్గుమనడం తెలిసిందే. ఎన్టీఆర్ అభిమానులు అనంతపురంలో ఎమ్మెల్యే ప్రసాద్ ఫ్లెక్సీలు ధ్వంసం

వివరాలు 2 లో

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం... రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలపై సీఈసీ స్పందన

- కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ
- ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ
- బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ
- తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ
- ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం

హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను కేంద్ర



ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తాము రాజీపడబోమని, ఓటర్లకు ఎల్లప్పుడూ బలమైన అండగా నిలుస్తామని స్పష్టం చేసింది.

వివరాలు 2 లో

## జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి

- 1 జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- 1 స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ
- 1 ఇది స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం


వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

వివరాలు 2 లో



## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ భూభాగం కోరిన పుతిన్.. జెలెన్ స్కీ ఏమన్నారంటే?

- అలాస్కా భేటీ తర్వాత జెలెన్ స్కీకి ట్రంప్ ఫోన్ కాల్
- తమ భూభాగాన్ని వదులుకునేది లేదన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు
- వైట్ హౌస్ లో ట్రంప్ తో భేటీ కానున్న జెలెన్ స్కీ



హైదరాబాద్ పెన్ పవర్:ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో శనివారం అలాస్కాలో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో చర్చలు సామరస్య ధోరణిలో జరిగాయని ఇరు దేశాల అధినేతలు ప్రకటించారు. యుద్ధ విరమణకు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయనప్పటికీ శాంతి నెలకొల్పేందుకు పుతిన్ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. యుద్ధం ఆపేందుకు

వివరాలు 2 లో

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జారండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి


వివరాలు 2 లో



## ఈ దీపావళికి డబుల్ బోనస్

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం
- ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం

వివరాలు 2 లో



## ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది

- బీహార్ ఓటర్ల జాబితాపై ఈసీ వివరణను తోసిపుచ్చిన కాంగ్రెస్
- రాహుల్ గాంధీ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానం చెప్పలేదని జైరాం రమేశ్ విమర్శ
- ఈసీ అసమర్థత, పక్షపాతం బట్టబయలయ్యాయని తీవ్ర ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల

వివరాలు 2 లో



## ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది

-మొదటి పేజీ తరువాయి

సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది.

నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు.సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సూటి ప్రశ్నలకు సీఈసీ అర్థవంతంగా సమాధానం ఇవ్వలేదు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని విమర్శించారు. అధికారికంగా కాకుండా వర్గాల ద్వారా సమాచారం లీక్ చేసే ఈసీ, ఇప్పుడు నేరుగా మాట్లాడటం ఇదే మొదటిసారని ఆయన చురక అంటించారు.

"రాహుల్ గాంధీకి సీఈసీ బెదిరింపుల విషయానికొస్తే, ఈసీ డేటాలోని వాస్తవాలనే రాహుల్ ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తన అసమర్థతతోనే కాకుండా, పచ్చి పక్షపాతంతో కూడా పూర్తిగా బట్టబయలైంది" అని జైరాం రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కొంతకాలంగా రాహుల్ గాంధీ, బీహార్ ఓటర్ల జాబితా విషయంలో అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఈసీ కుమ్మక్కైందని ఆరోపిస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన మూడు రోజుల తర్వాత ఈసీ ఈ ప్రెస్ మీట్ పెట్టడం గమనార్హం. ఈసీ వివరణతో ప్రతిపక్షాలు ఏకీభవించకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

## జగన్ కు సవాళ్లు విసిరారు...
## గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

-మొదటి పేజీ తరువాయి

చేయడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై వైసీపీ మహిళా నేత రోజా స్పందించారు.

"ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి! సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు. వీళ్లు (టీడీపీ ఎమ్మెల్యే ప్రసాద్) చిన్న ఎన్టీఆర్ సినిమాలు ఆపేస్తాం అని బెదిరించడం చూస్తుంటే, అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపేస్తాం అన్నంత హాస్యాస్పదంగా ఉంది.

సినిమా బాగుంటే ఎవరూ ఏం చేయలేరు, ఎవరూ అడ్డుకోలేరు. సినిమా బాగాలేకపోతే ఎవరూ ఆడించలేరు. హరిహర వీరమల్లు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఎమ్మెల్యేలు తలకిందులుగా తపస్సులు చేసి, టికెట్లు ఫ్రీగా ఇస్తే కూడా వాళ్ల అభిమానులే థియేటర్లకు రాలేక ఏడుస్తూ ఆ సినిమాను ఎలా తిట్టారో మనం కళ్లారా చూశాం. ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాల్సింది... రాజకీయాలు రాజకీయల్లా చేయండి. సినిమాల విషయం సినిమావాళ్లు చూసుకుంటారు.

సినిమా ఫంక్షన్లలో జగన్ ను తిట్టడం, సవాళ్లు విసరడం చేస్తే... గేమ్ చేంజర్, హరిహరవీరమల్లు వంటి సినిమాలు ఏమయ్యాయో మనం కళ్లారా చూశాం. కాబట్టి, సినిమాను రాజకీయాన్ని మిక్స్ చేయొద్దు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో లేరు... ఆయన సినిమాలు చేసుకుంటున్నారు. ఆయన సినిమాలు ఎలా హిట్టవుతున్నాయి, ఆయన పెర్ఫార్మెన్స్ కు ఇంటర్నేషనల్ లెవల్లో ఏ విధంగా అవార్డులు వస్తున్నాయి అనేది మనం చూస్తూనే ఉన్నాం. కానీ, మైక్ లు ఉన్నాయని, పచ్చ చానళ్లు ఉన్నాయని, తాము ఏం చెప్పినా వేస్తారని అనుకుంటే... చూసే జనం నవ్వుతారు" అంటూ రోజా పేర్కొన్నారు.

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...
## రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ'
## ఆరోపణలపై సీఈసీ స్పందన

-మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.

"ఎన్నికల సంఘం భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయాలని చూస్తే, మేము అలాంటి బెదిరింపులకు లొంగిపోమని స్పష్టం చేస్తున్నాం. పేద, ధనిక, వృద్ధులు, మహిళలు, యువత అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఈసీ నిర్భయంగా అండగా నిలుస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాజకీయ పార్టీల మధ్య తాము ఎలాంటి వివక్ష చూపబోమని, ఏ పార్టీకి చెందిన వారైనా సరే తమ రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తించడంలో వెనకడుగు వేయబోమని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పారదర్శకంగా పనిచేస్తున్నారని, వారు ధృవీకరించిన పత్రాలు, వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు.

"క్షేత్రస్థాయిలో పార్టీలు నియమించిన ప్రతినిధులు ధృవీకరించిన విషయాలు రాష్ట్రస్థాయి లేదా జాతీయస్థాయి నేతలకు చేరడం లేదో, లేక వాస్తవాలను పక్కనపెట్టి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు.

కొందరు నేతలు ఓటర్ల ఫోటోలను బహిరంగంగా ప్రదర్శించడంపై సీఈసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా
## మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.

మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# రసిక బాబు కథలు

- మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే గతంలో పంటపనులు చేసుకుని పసువులను మేపుకుని జీవనం సాగిస్తున్న రసికబాబు, అనంతరం బ్రోతల్ వ్యాపారం ప్రారంభిచాడని... అలా కొంతమంది జర్నలిస్టులతో పరిచయం పెంచుకుని తన దందాకు కాపు కాసేందుకు జర్నలిజాన్ని తన బ్రోతల్ వ్యాపారానికి అడ్డుగా పెట్టుకుని, తన సామాజిక వర్గానికి చెందిన కొందరిని బ్లాక్ మెయిల్ చేసి వారిని తన గుప్పిట్లో పెట్టుకుని, తనకు వారంతా మద్దతుగా ఉన్నారంటూ తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నియోజకవర్గాలతో పాటు రాజమహేంద్రవరంలో సుమారు 10 వరకు వ్యభిచార గృహాలు నిర్వహిస్తూ బాగానే సంపాదిస్తున్నాడని బాధితుల ద్వారా విశ్వానీయ సమాచారం..

ఎగ్జిబిషన్లలో దందాలు: జిల్లాలో జరిగే ఎగ్జిబిషన్లకు స్థలాలు కుదిర్చిస్తామంటూ యజమానులతో డీల్స్ చేసి, లోపాయికారీగా చివరికి వారికి ఆ అనుమతులు లేవు, ఇ అనుమతులు లేవు అంటూ వసూళ్ల దందాకు పాల్పడుతున్నాడని పలు ఆరోపణలు ఉన్నాయి... అధికారులు వీటిపై కూడా ఆరా తీస్తే అసలు డొంక కదులుతుంది.పోలీసు అధికారులు అంతా తనకు స్నేహితులు తాను ఎలా చేయమంటే ఎలా చేస్తారంటూ... అధికారులతో సన్నిహితంగా మెలుగుతూ పలువురును బెదిరిస్తూ, పోలీసు బ్రోకర్ పనులు కూడా చేస్తున్నాడని అతని బారిన పడి మోసపోయిన వారు అంటున్నారు, తనకు బాగా తెలిసిన ఒక మహిళను మాయమాటలతో లోపరచుకుని ఆమె భర్తకు దూరం చేశాడని ఆ భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ రసిక బాబు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు నెలలు గడుస్తున్న అరెస్టు చేయకపోవడం పట్ల వాళు అనుమానాలకు తావిస్తుంది. తమకు వేరే దిక్కు లేక వ్యభిచారం చేస్తున్న తమ వద్దకు కొందరిని తీసుకువెళ్లి వారందరూ పోలీసులని చెప్పి బెదిరించి, బ్రోతర్ల వద్ద నుంచి వేలాది రూపాయలు దోచుకుపోతున్నాడని, ఇతని బారిన పడ్డవారు లబోదిబోమంటున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ రసిక బాబు దురాగతాలపై నిజాయితీ గల, ఓ అధికారితో విచారణ చేయించి రసిక బాబు చేస్తున్న ఆకృత్యాలకు అడ్డుకట్ట చేయాలని పలువురూ రసిక బాబు బారిన పడినవారు కోరుతున్నారుకొత్తగా

పోలీసు బ్రోకర్ గా అవతారం : గత నెల లోనే రిజిస్ట్రేషన్ వచ్చిన తన పిడిఎఫ్ వార పత్రికను నిబంధనలకు విరుద్ధంగా దిన పత్రికగా చూపిస్తూ.. గత ఐదు సంవత్సరాల నుంచి తాను నడుపుతున్న పేపర్ దిన పత్రికగా నడుపుతూ, ఆ పత్రికతో అటు ప్రజలను, ఇటు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ. (పీడీఎఫ్ కాపీని మాత్రమే) "అధికారులు అంతా నా స్నేహితులు, నేను చెప్పిందే జరుగుతుంది" అని పోలీసు అధికారులతో సన్నిహితంగా తిరుగుతూ, పలువురిని బెదిరిస్తున్నాడని, కొత్తగా పోలీసు బ్రోకర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడని రసిక బాబు చేతిలో మోసపోయిన వారు చెబుతున్నారు...?

రసిక బాబు బాధితుల గోడు : తమకు వేరే దారి లేక ఈ వృత్తి లో ఉన్న తమను వ్యభిచార గృహాలకు, పోలీసుల పేరుతో వచ్చి బెదిరింపులకు గురైన బాధితులు "మాకు వేరే దిక్కు లేక కష్టాలు పడుతున్నాం, రసిక బాబు నుంచి మమ్మల్ని రక్షించాలి" అని వాపోతున్నారు. మోసపోయిన కుటుంబాలు, బ్లాక్ మెయిల్‌కు గురైన వ్యాపారులు, రసిక బాబు బారిన పడ్డ మహిళలు, అందరూ నిజాయితీగల పోలీసు అధికారుల జోక్యం కోరుతున్నారు.

రసిక బాబు అరెస్ట్ ప్రశ్నార్థకం: ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినా రసిక బాబు పై నెలల తరబడి ఎందుకు అరెస్టు జరగలేదన్నది స్థానికంగా చర్చనీయాంశమైంది. దీనిపై డీఎస్పీ స్థాయి అధికారి ఇన్వేష్టిగేషన్ చేసారా లేదా అన్నది తేలాల్సి ఉంది..?జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?: రసిక రాజు ఆకృత్యాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంలేదు., స్టేషన్ లో ఉన్న అధికారులు

తమ స్టేషన్ పరిధిలోనే బాధితులను నయనో..భయానో...వంచించి వారిపైనే కేసులు పెడతాం..? అని అనడంతో బాధితులు చేసేది లేక వెనక్కు వెళ్లిపోతున్నారని విశ్వాసనీయ సమాచారం.. దీంతో రసిక రాజు చేస్తున్న ఆకృత్యాలు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల వద్దకు వెళ్లడంలేదని సమాచారం.

రాజకీయ, అధికార సంబంధాలు అతన్ని కాపాడుతున్నాయా?: తనను తాను జర్నలిస్టుగా పరిచయం పెంచుకుని కొందరు నాయకులకు, అధికారులకు అమ్మయిలను పంపిస్తుండటంతో ఆ సంబంధాలు రసిక రాజును గట్టిగా కాపాడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**బాధితుల డిమాండ్ :** బాధితులు తమను రసిక బాబు కబంధహస్తాల నుంచి కాపాడాలని, లోకల్ పోలీసులతో కాకుండా నిజాయితీగల ఒక ఉన్నతాధికారి ఈ వ్యవహారంపై శాఖ పరంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రసిక బాబుకు అడ్డుకట్ట వేసి తమని రక్షించాలని కోరుతున్నారు.

## ఈ దీపావళికి డబుల్ బోనస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.

ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

## పవన్ కల్యాణ్ ను 'పొలిటికల్ తుఫాన్'గా అభివర్ణించిన రజనీకాంత్

**రజనీకాంత్ కెరీర్ కు 50 ఏళ్లు**
**శుభాకాంక్షలు తెలియజేసిన పవన్ కళ్యాణ్**
**నా ప్రియమైన సోదరుడు అంటూ తలైవా రిప్లయ్**

ఇద్దరు అగ్ర కథానాయకులు, ఒకరు సినీ ప్రపంచాన్ని ఏలుతున్న సూపర్ స్టార్, మరొకరు అటు సినిమా రంగంతో పాటు ఇటు రాజకీయాల్లోనూ కీలక శక్తిగా ఎదిగిన నేత. వీరిద్దరి మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగిన ఓ ఆత్మీయ సంభాషణ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజనీకాంత్ చేసిన ఓ ట్వీట్, దానికి పవన్ ఇచ్చిన వినమ్రమైన సమాధానం వారి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

రజనీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందుకు ప్రతిస్పందనగా రజనీకాంత్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కల్యాణ్ గారూ.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుడి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు. పవన్‌ను తలైవా 'పొలిటికల్ తుఫాన్' అని సంబోధించడం ఈ పోస్టులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రజనీకాంత్ ప్రశంసలకు పవన్ కల్యాణ్ ఎంతో గౌరవపూర్వకంగా స్పందించారు. "గౌరవనీయులైన రజనీకాంత్ గారూ.. పెద్దన్న సమానులైన మీకు నమస్కారాలు. మీ ప్రేమపూర్వక మాటలకు, ఆశీస్సులకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వాటిని నా హృదయంలో ఎంతో గౌరవంతో పదిలంగా దాచుకుంటాను. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో, విజయాలతో మీ ప్రస్థానాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను," అని బదులిచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు ప్రముఖుల మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## జగన్ దేశాన్ని అవమానించారు...
## జాతికి క్షమాపణ చెప్పాలి

-మొదటి పేజీ తరువాయి

స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జగన్ గైర్హాజరు కావడం దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రంగా అవమానించడం" అని వ్యాఖ్యానించారు. జగన్ చర్య, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.

జగన్ తన వైఖరితో దేశ గౌరవాన్ని కించపరిచారని ఆరోపించిన లోకేశ్, ఈ చర్యకు గాను ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ భూభాగం కోరిన పుతిన్.. జెలెన్ స్కీ ఏమన్నారంటే?

-మొదటి పేజీ తరువాయి

పుతిన్ పలు షరతులు విధించారని తెలుస్తోంది.

ఈ సమావేశం అనంతరం ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో ఫోన్ లో మాట్లాడారు. యుద్ధ విరమణకు పుతిన్ ప్రధానంగా విధించిన షరతును ఆయనకు వివరించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్, రష్యా సరిహద్దుల్లోని డొనెట్స్క్ రీజియన్ ను తమకు వదిలివేయాలని, ఆ ప్రాంతం మొత్తాన్నీ స్వాధీనం చేయాలని పుతిన్ డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ డిమాండ్ ను ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడికి వివరించగా.. తమ భూభాగాన్ని వదులుకునేందుకు జెలెన్ స్కీ ససేమిరా అన్నట్లు తెలుస్తోంది.

డొనెట్స్క్, లుహాన్ స్క్ ప్రాంతాల్లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతాలు. ఇక్కడ ఉక్కు, బొగ్గును తవ్వితీస్తున్నారు. భౌగోళికంగా ఈ ప్రాంతాలు ఉక్రెయిన్ లో అంతర్భాగంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఇందులో చాలా భాగం రష్యా ఆక్రమించింది. కేవలం 30 శాతం ప్రాంతమే ఉక్రెయిన్ అధీనంలో ఉంది. ఇప్పుడు ఈ భాగాన్ని కూడా స్వాధీనం చేయాలని పుతిన్ డిమాండ్ చేస్తున్నారు.

## ఈ రాత్రికి ఢిల్లీ వెళుతున్న మంత్రి నారా లోకేశ్...

-మొదటి పేజీ తరువాయి

విదేశాంగ మంత్రి జైశంకర్‌లతో లోకేశ్ సమావేశమవుతారు. అదేవిధంగా, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌లతో కూడా ఆయన భేటీ అయి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను వారికి అందజేయనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఇటీవల రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ యూనిట్‌ను మంజూరు చేసినందుకు కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను కలిసి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా మంత్రి లోకేశ్ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్న విషయం తెలిసిందే.

## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ కు సీఎం చంద్రబాబు, లోకేశ్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి టీడీపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, సీపీ రాధాకృష్ణన్ ఎంతో అనుభవం ఉన్న రాజనీతిజ్ఞుడని, ఎంతో గౌరవనీయమైన నాయకుడని కొనియాడారు. దేశానికి ఆయన సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించారని ప్రశంసించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని టీడీపీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

ఎన్డీయే కూటమి భాగస్వామిగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయానికి తమ పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు.

## నేడు రూ 5 కోట్ల మేర రైతు రుణాలు పంపిణీ.

### -పిఏసిఏస్ చైర్మన్ రమేష్.



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 17**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను 85 మంది రైతులకు సీ సీ,మరియు వ్యవసాయ రుణాలను పంపిణీ జరుగుతుందని పిఏసిఏస్ చైర్పర్సన్ పరుచూరి రమేష్ ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 5 కోట్ల31 లక్షల రుణాలకు సంబంధించి చెక్కులను వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రి,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, గుంటూరు జిల్లా జీడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ల చేతుల మీదుగా సోమవారం ఉదయం గం 11 లకు పంపిణీ చేయడం జరుగుతుందని రమేష్ తెలిపారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు


## స్త్రీ శక్తి పథకంపై వైసీపీ విమర్శలు గోరంత..

# చంద్రబాబుపై పెరిగిన మహిళాభిమానం కొండంత

*ఉచిత బస్సు ప్రయాణం బాగాలేదని వైసీపీనేతలు మహిళల మధ్యకొచ్చి చెప్పగలరా?*

*ముఖ్యమంత్రి.. కూటమిప్రభుత్వంపై విమర్శలు చేయడమే వైసీపీ రాజకీయ నిరుద్యోగుల పని*

*సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీలో మాజీమంత్రి ప్రత్తిపాటి*



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 17:**

ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు, నాయకులు, ప్రజల సంతృప్తి.. సంతోషం పెంచేలా పనిచేసినప్పుడే వారు చేసిన మంచి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం లక్షలాది నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్న ప్రత్తిపాటి.. ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్న రాజకీయ నిరుద్యోగులకు ప్రజలే తగిన విధంగా బుద్ధిచెప్పాలన్నారు. ఆదివారం తన నివాసంలో నాదెండ్ల మండలంలోని పలుగ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు ప్రత్తిపాటి రూ.18.21 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేశారు.



**స్త్రీ శక్తి పథకంపై మహిళల మధ్య మాట్లాడే ధైర్యం వైసీపీనేతలకు ఉందా?**


ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ఆడబిడ్డల మనసులు గెలిచిన స్త్రీశక్తి పథకంపై వైసీపీ నేతలు కావాలనే బురదజల్లుతున్నారన్నారు. సుపరిపాలన.. సూపర్-6 అమలుతో చంద్రబాబు గ్రాఫ్ ఆకాశాన్ని తాకుతుంటే .. పులివెందుల ఓటర్లు ఇచ్చిన షాక్ తో జగన్ గ్రాఫ్ నేలవాలిందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమిప్రభుత్వానికి మహిళల్లో మంచిపేరు రావడాన్ని సహించలేకనే వైసీపీనేతలు స్త్రీశక్తి పథకంలో తప్పులు వెతికే పనిలో పడ్డారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలోని చిన్నచిన్న లోపాల్ని పట్టుకొని వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం గోరంత అయితే.. పథకం అమలుతో రెండ్రోజుల్లోనే చంద్రబాబు పట్ల మహిళల్లో ఏర్పడిన అభిమానం కొండంత అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**చంద్రబాబు సంక్షేమంలో లొసుగులు వెతికే శ్రద్ధలో పావువంతు వైసీపీనేతలు తమ నాయకుడి మానసిక జాడ్యంపై పెట్టాలి...**

చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమపథకాల్లో లొసుగులు వెతకడంపై పెట్టే శ్రద్ధలో పావు వంతు, వైసీపీనేతలు తమ నాయకుడి మానసిక జాడ్యాన్ని సరిచేయడంపై పెడితే మంచిదని ప్రత్తిపాటి చురకలంటించారు. స్త్రీ శక్తి పథకం సరిగా అమలు కావడం లేదనే వారు, మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ, వారిసమక్షంలోనే చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను తప్పుపట్టాలని, అలా మాట్లాడే ధైర్యం వైసీపీనేతలకు ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కొన్నిబస్సుల్లోనే ఉచిత ప్రయాణం కల్పించారన్న వైసీపీనేతలు గతంలో జగన్ అమలుచేసిన బటన్ నొక్కుడు మోసాలపై పెదవి విప్పాలన్నారు. పేద, మధ్యతరగతి మహిళలు ఎక్కువగా ప్రయాణించే బస్సుల్నే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకంలో చేర్చిందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మోసపూరిత సంక్షేమంతో ప్రజల్ని దోచుకొని, పథకాల ముసుగులో కుంభకోణాలకు పాల్పడినందుకే ప్రజలు తమకు డిపాజిట్లు రాకుండా చేశారనే పచ్చినిజం వైసీపీనేతలకు ఇప్పటికీ మింగుడుపడటం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ మరియు నాదెండ్ల మండలం నాయకులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 200 మందికి ఉచిత నేత్ర పరీక్షలు

## 70 మందికి ఉచిత ఆపరేషన్లు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్17**

మానవ దేహము లో నేత్రలు ప్రధానమైనవి అని సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి పెనుమత్స సత్యనారాయణ రాజు అన్నారు. ఆదివారం స్థానిక కర్లపాలెం పెద్దింటి అమ్మ గుడి ఆవరణలో పెదకాకాని శంకర్ కంటి ఆస్పటల్ మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ వారు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఇందులో 200 మంది పాల్గొని ఉచిత నేత్ర పరీక్షలు చేయించుకున్నారు వారిలో సుమారు 70 మందికి ఉచిత కంటి ఆపరేషన్ల ఈనెల 22వ తేదీన చేస్తామని శంకర్ ఆసుపత్రి సిబ్బంది తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి హాస్పిటల్ డాక్టర్లు, డాక్టర్ శ్వేత, డాక్టర్ సనీ మా బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పెనుమత్స లక్ష్మీ నరసరాజు, తుమ్మల శ్రీనివాసరావు, బొమ్మన బోయిన సాంబయ్య. కర్ల పాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పోలీసు రావు. ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## డాక్టర్ నంబూరుకు ఆత్మీయుల ఘన సత్కారం



**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు, 17:**

నీతి అయోగ్ మరియు మనం ఫౌండేషన్ వారు భారత్ సేవా రత్న నేషనల్ అవార్డు-2025 మరియు గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా భట్టిప్రోలు,వెల్లటూరు వాసవి క్లబ్స్ మరియు మండల ఆర్యవైశ్య సంఘం,పట్టణ ఆర్యవైశ్య సంఘం,యువజన సంఘం ల సంయుక్త ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా భట్టిప్రోలు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చన్నా వెంకట ఉమామహేశ్వరరావు మాస్టారు అధ్యక్షత వహించారు.విశిష్ట అతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ తమ్మన రమేష్ బాబు,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తూనుగుంట్ల శ్రీధర్,జోన్ చైర్మన్ బూర్లె సుబ్బారావు, భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లే వెంకట చంద్రశేఖర్,యువజన సంఘ అధ్యక్షులు అచ్యుత నాగ రమేష్,కుబేర వనిత వాసవి క్లబ్ అధ్యక్షులు మద్దుల లక్ష్మీ ప్రియ,వెల్లటూరు వాసవి క్లబ్ అధ్యక్షులు నాగళ్ళ ఆంజనేయులు,భట్టిప్రోలు పంచాయితీ ఉపసర్పంచ్ బూర్లె రామ ప్రసాదు,వాసవి క్లబ్ జిల్లా 217 ఏ పి ఆర్వో యెండూరి సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ యెండూరి రాఘవేంద్రరావు సభను అలంకరించారు. వక్తలు అందరూ సన్మాన గ్రహీత నాగభూషణరావు సేవలు, స్నేహశీలత,ఉద్యో బాధ్యతలు నెరవేర్చిన తీరు వారు చేసిన కార్యక్రమాలు కొనియాడి ఘనంగా సత్కరించారు. హెడ్మాస్టర్ చందులూరి రామకోటేశ్వరరావు సన్మాన గ్రహీత జీవిత విశేషాలు వివరించారు.

## పీఏసీఎస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలి

*చల్లపల్లి సొసైటీ చైర్మన్ వీరబాబుకు రామకృష్ణ, వెంకట్రామ్ సన్మానం*





**పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 17**

పీఏసీఎస్ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని వక్తలు కోరారు. ఆదివారం చల్లపల్లిలో పీఏసీఎస్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథులుగా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి వీరబాబు, సభ్యురాలు విశ్రాంతమ్మలను ఘనంగా సత్కరించారు. సొసైటీ అభివృద్ధికి, రైతుల ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని కోరారు. రుణాల మంజూరు, యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించి రైతుల మన్ననలు పొందాలని కోరారు. లాభాల బాటలో పయనిస్తున్న చల్లపల్లి పీఏసీఎస్ జిల్లాలో ఉత్తమ స్థానం అందుకునేలా త్రిసభ్య కమిటీ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రైతులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, కొల్లూరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పైడిపాముల స్వప్న, సిద్ధినేని కుమార్ రాజా, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, అడపా రాంబాబు, బాదర్ల లోలాక్షు నాయుడు, మెరకనపల్లి నరేష్, మండల పార్టీ నాయకులు పసుపులేటి రవి, తోట మురళీకృష్ణ, గోళ్ళ ప్రసాద్, బండి నాగార్జున, మడమల రంజిత్, ఉరిమి మణికంఠ, మెరకనపల్లి పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, సొసైటీ సీఈఓలు తోట కృష్ణారావు, కోరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ టీడీపీ. ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 17**

రజకుల రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసినది తెలుగుదేశం పార్టీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలు ప్రాంతాల రజక ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రజకులు ఎప్పటి నుండో తమ పని తాము చేసుకుంటూ, వారికి వచ్చే పదిరూపాయలతోనే జీవనం సాగించే వారు. ఇప్పటికీ రజకులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారు. అయితే రజకుల రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేసిన పార్టీ తెలుగుదేశమే. టీడీపీ ప్రభుత్వ హయాంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం, అధ్యయన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రజకుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు కేటాయించి, అవసరమైన చోట్ల ధోబీ ఘాట్‌ల నిర్మాణం చేపట్టింది. ఉచిత విద్యుత్, ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించడం, ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించడం, చట్ట సభల్లో రాజకీయ ప్రాధాన్యం కల్పించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుందన్నారు. రజకులకు నిజమైన ఆత్మీయ బంధువు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. రజకుల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా టీడీపీ మరింత బలంగా ముందుకు వెళ్తుందని, ఇందులో భాగంగానే తనను ఎమ్మెల్యే చేసిందని, తన పరిధిలో రజకులకు మెరుగైన రాజకీయ అవకాశాలు కల్పిస్తానని, రజకులకు జరుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం" అని గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ. రజకుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి ని మేము మా ప్రతినిధిగా చూస్తున్నాం. భవిష్యత్తులో రజకులకు మరింత రాజకీయ అవకాశాలు కల్పించే నాయకత్వం గళ్ళా మాధవిదే. అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి గుంటూరు మరియు పరిసర ప్రాంతాల రజక నాయకులు, సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## విజయ కోస్టల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండి శెట్టి సురేష్ బాబు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 17**

జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు ఖాసిం సాహెబ్ సయ్యద్ మౌలాలి శ్రీమతి నర్రా సునీత స్ భవాని ధనలక్ష్మి షఫీ ఖాన్ కాజా మొహిద్దిన్ నాయక్ రసూల్ దగ్గర నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు ఈస్ట్ శాసనసభ్యులు నజీర్ వెస్ట్ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి ద్వారా జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యత్వం పత్రాలు స్వీకరించడం జరిగింది గ్రామీణ వైద్యుల సమస్యలకు పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఒకరికి మరోకరు సహకరించుకోవడంతో మెరుగైన సమాజాన్ని రూపొందించవచ్చని చంద్రపాటి రామనారాయణ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 17:**

ప్రాణిక్ హీలింగ్ మరియు అర్హటిక్ యోగా గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ జయంత్యుత్సవాల్లో భాగంగా ఆదివారం గంగపుత్రపు కాలనీలోని 80 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటేలో ప్రపంచ స్థాయి గ్రాండ్ మాస్టర్ స్థానంలో నిలిచిన చోవా కోక్ సుయ్ నమ్మిన సిద్ధాంతంతో హీలింగ్ పవర్ సాధించారన్నారు. ప్రతి ఒక్క మనిషి ఆరోగ్యంగా జీవించడానికి వారి దృఢమైన క్రమబద్ధీకరణ జీవిత ప్రణాళికతో సాధ్యమవుతుందన్నారు. తమ గురువు రవిశంకర్ ఆధ్వర్యంలో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇంచార్జ్ అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ కార్యక్రమం సహాయకులు జె.విశ్వనాథ్, జగదీష్, బాలాజీ, తెల్లమేకల యశ్వంత్, షాలేంరాజు, కాలనీ అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, పెద్దలు గొల్ల సత్యం, మారం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్, కౌన్సిల్ మాజీ సభ్యుడు మస్తాన్వలి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు ఘన సన్మానం







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 17**

చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేటలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు జరిగాయి.

**సేవా కార్యక్రమాలు, సన్మానాలు...:** కార్యక్రమంలో భాగంగా, స్థానిక ప్రశాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉదయం అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే సభ్యులు వారితో కొంత సమయం గడిపి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వృద్ధాశ్రమం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ వేడుకలో సీనియర్ జర్నలిస్ట్ కామ్రేడ్ పిట్టల శ్రీనివాసరావునుఏపీయూడబ్ల్యూజే నాయకులు సన్మానించారు. జర్నలిజం రంగానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు.

**భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు...:** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు మస్తాన్ వలి, పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దరియా వలి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల చందు, పెనుమల మనోహర్, నాదెండ్ల సుందర్ బాబు, మేదూరి ఆంజనేయులు, ఎస్.కె. సిద్ధిక్, రవి కిరణ్, నరసింహాల శ్రీకాంత్, రవిపాటి రాజా, కొండెపాటి రమేష్, కొనికి సాంబశివరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళమ్మ తల్లి ఉత్సవాలు: ఎమ్మెల్యే





**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 17**

వేటపాలెం మండలం పందిళ్ళపల్లిలో ఆదివారం శ్రీ పందిళ్ళమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆవుల అశోక్ ,కమిటీ పెద్దలు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవం

### కారంపూడి మండల కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం ర్యాలీ




**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 17**

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 69వ వ్యవస్థాపక దినోత్సవం కారంపూడి శాఖ నాయకత్వం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్వర్గీయ మానికొండ చలపతిరావు ఆధ్వర్యంలో (1957) ఏర్పాటైన ఏపీయూడబ్ల్యూజే యూనియన్ , ఈ నెల 17వ తేదీకి 69 వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోనున్నది. ఆరు దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న, యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని, కారంపూడి ఆధ్వర్య లో చెక్ పోస్ట్ సెంటర్ నుండి నాగులేరు బ్రిడ్జి వాగు ర్యాలీ విజయవంతం జరిగింది. వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీలో పల్నాడు జిల్లా కోశాధికారి వెంకటప్పయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేంద్ర, మండల అధ్యక్షుడు బాణావత్ రాజేష్ నాయక్, కార్యదర్శి అల్లి కరుణాకర్, కోశాధికారి కల్లూరి గోపి, పత్రిసురేష్, మనం జానీ భాష, ముగ్బుల్ జానీ భాష, భవిరిశెట్టి రామారావు, సూరేపల్లి కోటేశ్వరరావు, సముద్రాల సాయి, సూరే వెంకట నాగేశ్వరరావు, జి మణికుమార్, అనిల్, రవితేజ, వర ప్రసాదు, అల్లావుద్దీన్, శీను నాయక్, మిరియాల శీను, వెంకటేష్ పెనుగొండ్ల, వెంకట్రావు మరియు మండల కేంద్రంలో ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## పట్టణ తెలుగు మహిళా మరియు నియోజకవర్గ డాక్టర్స్ విభాగం కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 17**

చిలకలూరిపేట :తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నియోజకవర్గ, పట్టణ, మండల కార్యవర్గాల ఎన్నికల ప్రక్రియను చేపట్టడం జరిగింది. పట్టణ తెలుగు మహిళా మరియు నియోజకవర్గ డాక్టర్స్ సెల్ కమిటీలను ఆదివారం పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా 22 వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల, ప్రధాన కార్యదర్శిగా యాదాల సుజాతలను ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ పేర్ని కృష్ణ మోహన్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మారెళ్ల ఇందిర లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ,తమ పై నమ్మకం ఉంచి, తమను ఎంపిక చేసిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి తమ ధన్యవాదాలను తెలియజేశారు. రానున్న రోజులలో కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, అజహరుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో

# స్ఫూర్తి కార్యక్రమం



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 17**

చంద్రమౌళి నగర్ లోని బిజెపి కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ విచ్చేసారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన విజయవాడలో సంచార , విముక్త జాతుల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంత్యోదయ లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ సంచార అర్ధ సంచార విముక్త జాతుల వారి కలల సాకారం కోసం పనిచేస్తుంది. ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ప్రభుత్వ సమయంలో సంచార జాతుల జనాభా లెక్కల మొదలుపెట్టారు. నరేంద్రమోడీ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత సీడ్ పథకం మరియు డిఎన్టి కమిషన్ ఏర్పాటు చేశారు. సంచార జాతులలో ఉన్నతమైన వారిని గుర్తించి పద్మ అవార్డులు ఇచ్చి గౌరవించడం ఆత్మగౌరవం ఆత్మస్థైర్యాన్ని కలిగించే దిశగా అడుగులు వేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీరికి స్థిర నివాసం కలిగేలా విద్యా అవకాశాలు అందేలా వీళ్ళ కలలకు గుర్తింపు వచ్చేలా వీరి జాతుల వారసత్వం గౌరవింపడేలా పనిచేస్తున్నాయి. అందులో భాగంగా ఈనెల 30వ తేదీన విజయవాడలో సంచార అర్ధ సంచార విముక్త జాతుల మహాసభ ద్వారా ఒక సందేశం ఇవ్వబోతోంది. అనంతరం పోస్టర్ను ఆవిష్కరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ. ఈనెల 30వ తేదీ విజయవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డి.ఎన్.టి. సంచార జాతుల కోసం స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమానికి గుంటూరు జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా విముక్త జాతుల దినోత్సవాన్ని జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ టి. డి ఎన్ టి. సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ స్ఫూర్తి. కార్యక్రమం. తుల్లిమిల్లి రామకృష్ణ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు. ఆగస్ట్ 30న విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభకు ప్రతి ఒక్కరికి ఆహ్వానం. ఆగస్ట్ 31 సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార .జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం. అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈనెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తి ప్రధాతలుగా తెలుపుతూ .స్ఫూర్తి. కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది. ఈకార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తుల వారి కలలు ప్రదర్శించడం శోభాయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో ఎన్ టి డి ఎన్ టి సంఘాలు కుల సంఘాలు నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతాపార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాలిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజంలో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి" కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచు ఆహ్వాన కరపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాలపాటి రవికుమార్, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, కార్యదర్శి నారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోతే శేషగిరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు రమాదేవి, నాయకులు బండారుపల్లి రోశయ్య, పడమట రాదాకృష్ణ, రవికిరణ్, ఆదినారాయణ, సాయికృష్ణ, ముద్రబోయిన నాగరాజు, అంజిరెడ్డి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం లో ఘనంగా ఎపియుడబ్ల్యుజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గన్నవరం, పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 17**

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీయూడబ్ల్యూజే పని చేస్తుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గన్నవరం బుద్దవరం రోడ్లోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. సీనియర్ జర్నలిస్టులు మున్నంగి నిరీక్షణరావు, ధనియాల అప్పారావులకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 1957 వ సంవత్సరం మానికొండ చలపతిరావు ఏర్పాటుచేసిన యూనియన్ అంచలంచెలగా ఎదుగుతూ నేడు 13 వేలకు పైగా సభ్యత్వాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద యూనియన్ గా అవతరించిందన్నారు. నేడు రాష్ట్రంలో జర్నలిస్టులకు అందుతున్న వివిధ పథకాలు యూనియన్ కృషి ఫలితంగానే వచ్చాయని వివరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర అసెంబ్లీల ప్రస్తావించి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోడూరు రామకృష్ణ, కలపాల కరుణాకర్, బడుగు గౌరీ శంకర్, చింతా రాంబాబు, దాసరి చెంచు కృష్ణ, రామెళ్ళ శివరాంబాబు, అవ్వారు గోవిందరాజులు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కొమ్మూరి పవన్, కాళి కిరణ్, నూకల శ్రీకాంత్, రేమల్లి రాజేష్, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, సుంకర మహేష్, నల్లగంచు రామకృష్ణ, కోటేశ్వరరావు, ప్రసన్న, ఎస్కె.రహీమ్, వల్లూరి శ్రావణ్ కుమార్, సుధీర్, అబ్బురి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం ముమ్మనేని



**పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 17**

175వ ఉచిత కంటి శుక్ల ముల వైద్య శిబిరము మరియు హోమియో వైద్య శిబిరము వాసవి క్లబ్ చల్లపల్లి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు చల్లపల్లి ఉప సర్పంచ్ శ్రీ ముమ్మనేని రాజకుమార్ (నాని )గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సమాజ సేవలోముందంజ లో ఉంటారని మెగా వైద్య శిబిరం కూడా నిర్వహించాలని క్లబ్ మెంబర్స్ ని ఉత్తేజపూరితంగా ప్రశంసించారు. ఈ శిబిరంలో కంటిడాక్టర్ మోహన్ రావు గారు 50 మందిని పరీక్షించగా 17 మందికి కంటి శుక్లముల ఆపరేషన్ అవసరమని గుర్తించారు అధ్యక్ష కార్యదర్శులు మరియు కోశాధికారి మాజెటి అమరవాణి గోళ్ళ వెంకటరత్నం, జూపూడి కిరణ్ గోళ్ళ ద్రోణ ,దింటకుర్తి జ్యోతి, అన్నం సత్యవాణి తమ్మన సతీష్, వరదా హరగోపాల్, మలిశెట్టి, చెంచురాములు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -తహసిల్దార్ మేకా శ్రీనివాసరావు



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 17:**

భట్టిప్రోలు మండలం పల్లెకోన నివాసి అయిన బాణాల ఆకాష్ శనివారం ప్రమాదవశాత్తు మురుగు కాలవలో పడి చనిపోయిన కారణంగా, తహసిల్దారు మేకా శ్రీనివాసరావు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు,కాలువలు వెంబడి పొలం పనుల కు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా వర్షాకాలం కాబట్టి చెరువులు,కాలువలు గండ్లు కట్టే సమయంలో నీటి లోతును అంచనా వేసి మాత్రమే నీటిలోకి దిగాలన్నారు. అదేవిధంగా వర్షం కురిసి రోడ్లపై నిలిచిన నీటి నిలువల యందు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఈదురు గాలులకు తెగిపడిన విద్యుత్ తీగలు గాని,మరే ఇతర ప్రమాద సూచికలు ఉన్నట్లు తెలియ వస్తే తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా తహసిల్దారు తెలియజేశారు. కార్యక్రమంలో డిటి శాంత లక్ష్మి,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది :ఎమ్మెల్యే










**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 17**

జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. బాపట్ల జిల్లా చీరాలలో జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజే 69 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు పిలుపుమేరకు చీరాల జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు బ్రెడ్లు పండ్లు పాలు పంపిణీ చేశారు. అనంతరం మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ప్రజలకు రాజకీయ నేతలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై తమ గొంతుకను వినిపిస్తున్న జర్నలిస్ట్ లకు తాము ఎప్పుడు అండగా ఉంటామని, జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజేకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

## 24వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 17:**

మండల కేంద్రం భట్టిప్రోలు శ్రావణమాసం 24 రోజు ఆదివారం మాటూరు ఉమా శంకర్-ధర్మపత్ని గృహలక్ష్మి దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ మరియు సత్సంగము జరిగినది.శ్రావణమాసంలో తడి శనగలు ఇస్తే ముత్తైదువులకు లక్ష్మీ అనుగ్రహం కలుగుతుందట అని అరుణకుమారి చెప్పారు. అంతేకాక గ్రహదోషాలు కూడా తొలుగుతాయని అంటారని,అందుకనే ఏ కార్యక్రమం జరిపిన చిన్న పిల్లలకు ముందుగా శనగలే పంచుతారు. ఈరోజు ఆదివారం సమస్తగ్రహాలకి మూలమైనవాడు సూర్య భగవానుడని తెలిపారు. అభిషేక ప్రియా ఈశ్వర అలంకారప్రియ విష్ణు నమస్కారప్రియ సూర్యనారాయణమూర్తికి ప్రతిరోజు ఒక నమస్కారం చేస్తే చాలా మంచిదనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మద్దుల నలిని,బూర్లె ధనలక్ష్మి,దరిశి శశికళ, బూరెల సుజాత, సూర్యప్రభ,మానేపల్లి శైలజ కుమారి , మాటూరు జ్యోతిష, తూనుగుంట్ల వాణి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి

**దొనకొండ ఆగస్టు 16 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీకృష్ణ భగవానునికి ఉదయం 6 గంటల నుండి అభిషేకం అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చనలు భగవద్గీత పారాయణం చేశారు తదనంతరం మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు శ్రీ భైరవానంద స్వామి మాట్లాడుతూ దోపర యుగంలో దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ కోసం ఈ భువిపై అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి భగవద్గీతను కానుకగా ఇచ్చారన్నారు అధర్మం కొన్నాళ్లే ఉంటుందని ధర్మం నిత్య నూతనంగా ఉంటుందని సనాతన ధర్మమే సంప్రదాయమవుతుందని శ్రీకృష్ణుడే మానవాళికి ఈ సందేశం ఇచ్చారన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మరాఠా కళ్యాణం -కామ్ వెబ్సైట్ ఆవిష్కరణ




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 17**

హోటల్ నందూరి రీజెన్సీ బ్యాంక్వెట్ హాల్, అరండాల్ పేట, గుంటూరు నందు మరాఠా రాష్ట్ర సంఘం . ఆంధ్ర ప్రదేశ్ రిజిస్టర్డ్. కమిటీ వారు రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం యొక్క లక్ష్యాలు, గత ఏడాది కాలంలో చేసిన పనులు మరియు మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్ర ప్రదేశ్ యొక్క అధికారిక చిహ్నం(లోగో) సంఘం యొక్క అధ్యక్షులు గంగాధర్ రావు తెన్నేటి ఆవిష్కరణ చేయగా, మరాఠాల వివాహ సంబంధాల విషయంలో ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను సంఘం గమనించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మరాఠా కళ్యాణం.కామ్ వెబ్సైట్ సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు సింధే రవిచంద్ర రావు మరియు ఉపాధ్యక్షులు కదం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అన్ని భాషలలో రూపొందించిన ఈ వెబ్సైట్ సేవలు దేశంలోని మరాఠాలు అందరూ ఉచితంగా పొందవచ్చునని మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరాఠా వెంకట్ సోమాజీ తెలియజేశారు. అంతేకాక ఇదే సమావేశం నందు 6 అక్టోబర్ 2025వ తేదీన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మరాఠాల మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ రాకకు ప్రధానమైన ఛత్రపతి శివాజీ మహారాజ్ దక్షిణ దిగ్విజయ్ దివస్ కార్యక్రమం కార్యాచరణ మరియు నిర్వహణ బాధ్యతలు, కమిటీ సభ్యులకు నియామక పత్రాలు, ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహాదారులు వెంకటేశ్వర రావు దుమ్నే, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రావు మోతే, సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లోజి జాదవ్ , సెక్రెటరీ శ్రీ హరినాథ్ రావు జాదవ్ , జాయింట్ సెక్రటరీ శంకర్ రావు మోరే , ఉప కోశాధికారి కదం రామచంద్రుడు , ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ గైకోటి వెంకటేశ్వర రావు , శ్రీకాంత్ దుమ్నే , లింగోజీ గటకాల , శిరసాటి సుదర్శన రావు, అంబోరు కోటేశ్వర రావు మరియు మరాఠా ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం





**పెన్ పవర్, ఆగస్టు 17,సంతమాగులూరు:**

జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే సంఘం సేవలు నిరుపమానం అని సంతమాగులూరు మండలం ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ అధ్యక్షుడు అంగలకుదిటి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన సంతమాగులూరు లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం గౌరవాధ్యక్షులు గుర్రాల రామ్మోహన్, కార్యదర్శి షేక్.నాగూర్ వలితో కలిసి కోటేశ్వరరావు ఎపియుడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. వసతి గృహం విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు వెన్నాడుతున్నా సమాజ శ్రేయస్సు కోసం పరితపించే పాత్రికేయులపై ఇటీవల కాలంలో దాడులు జరుగుతున్న తీరు చూస్తే చాలా బాధాకరమన్నారు. అలాంటి సమయంలో మేమున్నాం అంటూ వారికి వెన్నుదన్నుగా ఏపీయూడబ్ల్యూజే సంఘం నిలుస్తోందన్నారు. అదేవిధంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు చెన్నుపాటి రాంబాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ పత్రికా యాజమాన్యాలతో సంబంధం లేకుండా అర్హులైన పాత్రికేయులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరడం అన్ని సమస్య లపై కృషి చేయడం పట్ల హర్షించదగ్గ విషయమని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే సంఘం బలోపేతానికి మా ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ తరపున కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు అశోక్, ట్రెజరర్ సన్నెగంటి ఆంజనేయులు, సభ్యులు షేక్.ఖాదర్ మస్తాన్, కంభం పాటి వినోద్, గుండుమల్లి అనిల్ కుమార్, మందా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్ని మహరాణుల్ని చేయటమే కూటమి లక్ష్యం -ఆళ్ళ హరి

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 17**

కూటమి సూపర్ సిక్స్ హామీలు బంపర్ సక్సెస్. ఉచిత బస్సు పథకంతో మహిళల ఆత్మగౌరవానికి , ఆర్థిక వెసులుబాటుకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం మాకు గర్వకారణం కూటమి నేతలకు , ఘూన్సీ లక్ష్మీ భాయ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి , స్వీట్లు పంపిణీ చేసిన జనసేన రాష్ట్ర మహిళా నాయకురాలు పార్వతి నాయుడు , జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో కూటమి ప్రభుత్వం సంక్షేమ రంగంలో మరో ముందడుగు వేసిందని , మహిళల్ని మహారాణుల్ని చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన పార్టీ కృష్ణ, పెన్నా కో ఆర్డినేటర్ పార్వతి నాయుడు అన్నారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు హిమని సెంటర్లో కూటమి నాయకుల మరియు ఘూన్సీ లక్ష్మీ భాయ్ చిత్రపటాలకు కూటమి నేతలు , వీరమహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్వతి నాయుడు మాట్లాడుతూ ఏ సంక్షేమ పథకానికి రానంత స్పందన ఉచిత బస్సు పథకానికి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఆత్మ గౌరవంతో పాటూ పెద్ద ఆర్థిక వెసులుబాటు కల్పించిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని పార్వతి నాయుడు అన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు విజయవంతం గా అమలు చేస్తుంటే వైసీపీ



నేతలు ఆశ్చర్యపోతున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తమ నాయకుడు జగన్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవస్థల్ని కుప్పకూల్చినా, రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించినా , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఏక కాలంలో ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో అర్థం కాక వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్త్రీ శక్తి పథకంతో వైసీపీ నేతలకు మతి భ్రమించిందన్నారు. ఈ పథకం చిరు ఉద్యోగినులకు , విద్యార్థినులు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, భగవంతుని ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉంటాయని ఆళ్ళ హరి అన్నారు.

## యువత క్రీడల్లోనూ రాణించాలి







**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 17**

వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం లోని డిగ్రీ కాలేజీ మైదానంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య యువతరం క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు ఈ కార్యక్రమంలో చల్లారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణచంద్రరావు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్ , గొల్లప్రోలు కృష్ణ, పోలకం చంద్రశేఖర్ , బాలచంద్ర, ఉమ్మిటి శంకర్ బాలకృష్ణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

### జిల్లా అధ్యక్షుడు రాంబాబు








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 17**

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని అధ్యక్షుడు చెన్నుపాటి రాంబాబు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 69 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లాలోనీ ఏరియా వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేస్తున్న అధ్యక్షులు రాంబాబు, సిఐ రాంబాబు, ఐజ యు కౌన్సిల్ సభ్యులు ఘట్టమనేని సురేష్, జిల్లా కార్యదర్శి గొర్ల శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గణేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఉప్పాల శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోటి ఉమామహేశ్వర రావు, యూనియన్ కోశాధికారి నరసింహారావు, ఉపాధ్యక్షులు ధర్మవరపు దుర్గాప్రసాద్, చేజర్ల సతీష్ ,రెడ్డి సుబ్బారావు, వెంకటేష్ గౌడ్, చంటి, చైతన్య, జంగం దాసు, సురేష్, చప్పిడి వెంకట్రావు, కరీం, గోపి తదితరులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జె.వి.ఎం. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.17.**

గుంటూరు కొత్త పేటలోని మణిపురం ఫ్లైఓవర్ పక్కన, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో నిర్మించబడిన జె వి ఎం. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. ముందుగా పూజ క్రతువు పూర్తి కావించారు.ఆధునిక సౌకర్యాలతో, అత్యాధునిక వైద్య పరికరాలతో, అనేక విభాగాల నిపుణుల సహకారంతో ఈ ఆసుపత్రి గుంటూరు ప్రజలకు అద్భుతమైన వైద్య సేవలను అందించనుంది అని కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు తెలియచేశారు. అలాగే తెనాలిలో గత మూడు దశాబ్దాలుగా పేద వారికి అందుబాటులో జె.వి.ఎం. తల్లి పిల్లల ఆసుపత్రి స్థానికులలోఎనలేని కీర్తిని తెచ్చిపెట్టింది అని పలువురు పత్రిక ముఖంగా తెలిపారు. డాక్టర్ కోటినాగయ్య ఇంట్లో మనిషిగా అక్కడి ప్రజలతో మమేకమై ఉండేవారని , ఇక్కడ అటువంటి పేరు ప్రతిష్టలు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ గౌరవాతిదిగా సత్తెనపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. అలాగే అనేకమంది ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. మహమ్మద్ నసీర్ అహ్మద్, ఎమ్మెల్యే, గుంటూరు ఈస్ట్ గల్లా మాధవి, ఎమ్మెల్యే, గుంటూరు వెస్ట్ అలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బూర్ల రామాంజనేయులు , ఎమ్మెల్యే, ప్రతిపాడు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఎమ్మెల్యే, నరసరావ్ పేట పులి శ్రీనివాసులు, , కమిషనర్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. తులసి రామచంద్ర ప్రభు, చైర్మన్ – తులసి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ కిలారి వెంకట రోశయ్య, మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకుడు తులసి యోగీ ష్ చంద్ర, మేనేజింగ్ డైరెక్టర్ – తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ కోటినాగయ్య–పీడియాట్రిషన్ డాక్టర్ జె. వి. లక్ష్మి – అబ్స్టెట్రిషన్ డాక్టర్ జె. పవన్ కుమార్ – జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జె. లోకేష్ – జనరల్ సర్జన్.

**ప్రధాన విభాగాలు:** పెడియాట్రిక్స్ – పీడియాట్రిక్ సర్జరీ, నీయోనాటాలజీ, అబ్స్టెట్రిక్స్ – గైనకాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, పల్మనాలజీ, ఈ ఎన్ టి. అనస్థీషియాలజీ, న్యూరాలజీ, డెర్మటాలజీ, వాస్కులర్ సర్జరీ.

**అనుబంధ సేవలు:**

నియోనాటల్ ఐసీయూ, 24–7 ఎమర్జెన్సీ సర్వీసులు, అడ్వాన్స్డ్ ఐసియు, మెజర్ – మైనర్ ఆపరేషన్ థియేటర్స్, లేబర్ రూమ్, ల్యాబొరేటరీ, అల్ట్రాసౌండ్, ఎక్స్–రే. దీనితో గుంటూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రముఖులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వైద్యులు, మరియు అనేకమంది ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 17**

నంది యూత్ అద్వర్యంలో పట్టణంలోని కొండపల్లి రోడ్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో పిల్లలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. గుంటక వనజాక్షి కోలాట బృందం అందించిన కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. పాల్గొన్న వారికి బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు.

## అర్హత గల దివ్యాంగుల పెన్షన్లను తొలగించవద్దు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 17**

అర్హత గల దివ్యాంగుల పెన్షన్ ను ప్రభుత్వం తొలగించవద్దని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని కోరారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పెన్షన్స్ కోల్పోయిన దివ్యాంగుల సమస్యలను ఆదివారం ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం దివ్యాంగులు పెన్షన్ పొందేందుకు వారి అంగవైకల్య శాతం తక్కువగా ఉందని, అనర్హులుగా ప్రకటిస్తూ వారి పెన్షన్లు తొలగించడం సబబు కాదని అన్నారు. అంగవైకల్యం ఎక్కువగా ఉన్న దివ్యాంగుల పెన్షన్స్ ప్రభుత్వం తొలగించకుండా అర్హులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం పెన్షన్స్ నిలుపుదల చేసిన దివ్యాంగులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించుకుని, దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారని, కనిగిరి ప్రాంతం నుండి ఇతర ప్రాంతాల్లో ఉన్న ఏరియా వైద్యశాలలకు వెళ్లాలంటే దివ్యాంగులు వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందన్నారు. కనిగిరిలోనే దివ్యాంగులకు వారి అంగవైకల్య శాతాన్ని నిర్ణయించేలా ప్రత్యేక సదరన్ క్యాంపులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ విజ్ఞప్తి చేశారు.

## అయినాబత్తిన ఓణీల వేడుకలో మాజీ ఎమ్మెల్యే కదిరి





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 17**

ఒంగోలు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్ సోదరుడు ఎన్నారై బాలకృష్ణ కుమార్తె నిత్య సంతోషి ఓణీల వేడుక ,కుమారుడు శివ ఆదిత్య పంచల వేడుక ఒంగోలులో జరిగింది .ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ,అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్ లు ఆదివారం వారి నివాస గృహానికి వెళ్లి కలిశారు .ఈ సంధర్భంగా కదిరి బాబురావు ,చందు శ్రీనివాస్ లకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

## బాపట్లలో విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి కూడో క్రీడల పోటీల ఫైనల్స్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 17**

బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి కూడో ఛాంపియన్ షిప్ ఫైనల్స్ కు ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. రాష్ట్ర కూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆలూరి శశిధర్ సెక్రటరీ రవిబాబ్ మరియు ట్రెజరర్ అనురాధ ల ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కూడో ఛాంపియన్ షిప్ ఫైనల్స్ కు అబ్జర్వర్ గా వైజాగ్ నుండి రాష్ట్ర కూడో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమణ పాల్గొన్నారు. బాపట్ల జిల్లా కూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలా రామ కోటి రెడ్డి, స్టేట్ కూడో వైస్ ప్రెసిడెంట్ ఆదే కిషోర్ మరియు జిల్లా కూడో అసోసియేషన్ సెక్రెటరీ తేజ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన కూడో లాంటి క్రీడలలో ఉత్తీర్ణత మరియు ఉత్తమ ప్రదర్శనకు ప్రమాణ పత్రాలు పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి అని తెలియ జేశారు. బాపట్ల నుండి కూడో క్రీడలో నేషనల్ స్థాయి లో గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత తేజ మరియు సీనియర్ కూడో క్రీడాకారుడు ఆదే కిషోర్ లాంటి వారు జిల్లా స్థాయిలో విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయం అని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర చేతుల మీదుగా కూడో రాష్ట్ర అబ్జర్వర్ రమణ, స్టేట్ కూడో వైస్ ప్రెసిడెంట్ ఆదే కిషోర్, జిల్లా కూడో సెక్రటరీ తేజ, బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ రామ కోటి రెడ్డి మొదలగు కూడో శిక్షకులకు సన్మాన సత్కార కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు, శ్రీమతి ఆదే రాఘవా దేవి బాపట్ల, పట్టణ ప్రముఖులు అమ్మేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 17**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, శ్రీ నారాయణస్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోవిలంపాడు నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి హైమావతి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు, దుగ్గిరెడ్డి వెంగళరెడ్డి కుటుంబ సభ్యులు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బడే నాయబ్ రసూల్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 17**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంనకు చెందిన చెందిన సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి సోదరి వివాహం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్రపూర్) వివాహ కార్యక్రమం నకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కోవిలంపాడు ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, జర్నలిస్ట్ సంగిశెట్టి పీరయ్య నాయుడు, చందలూరి బాలకాశయ్య, వేంపాటి కాశయ్య తదితరులు ఉన్నారు.

## వెంకటరామిరెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదానం





**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఆగస్టు 17**

తర్లుపాడు జెడ్పిటిసి వెన్న ఇందిరా తండ్రి దివంగత గాయం. వెంకటరామిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం జవహర్ నగర్ కాలనీలోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ పాఠశాలలోని దివ్యాంగులకు ఇందిరా కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వారికి వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా పేద పిల్లలకు సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. భవిష్యత్తులో కూడా మానసిక దివ్యాంగులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త విహెచ్ఆర్ విద్యా సంస్థ అధినేత వెన్న హనుమారెడ్డి, ఉడుముల పద్మావతి, ఉడుముల జగన్మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బిగ్ బాస్ విన్నర్ ఇంటి పై బుల్లెట్ల వర్షం... కారణం చెప్పిన నిందితులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ హిందీ విన్నర్ ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. ఆదివారం (ఆగస్టు 17) తెల్లవారుజామున బైక్ లపై వచ్చిన దుండగులు గురుగ్రామ్ లోని సెక్టార్ 56లోని ఎల్విష్ ఇంటిపై దాదాపు 24 రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ సమయంలో కాల్పులకు పాల్పడింది తామేనంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది.అవును... ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. అయితే కాల్పుల జరిగిన సమయంలో ఎల్విష్ ఇంట్లో లేడు. కాల్పుల సంఘటన ఆదివారం ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య జరిగింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఇందులోభాగంగా... గురుగ్రామ్ లోని ఎల్విష్ ఇంటికి ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించారు. ప్రాథమిక దర్యాప్తులో ఎల్విష్ ను బెదిరించడానికి కాల్పులు జరిగి ఉండవచ్చని తేలిందని సమాచారం. మరోవైపు ఎల్విష్ ఇంటి చుట్టూ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ సమయంలో ఈ దాడులకు పాల్పడింది ఎవరో చెబుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది! ఇందులో భాగంగా... ఎల్విష్ యాదవ్ ఇంట్లో కాల్పులు జరిపింది విదేశాల్లో ఉన్న ఇద్దరు గ్యాంగ్ స్టర్లు హిమాన్షు భావు, నీరజ్ ఫరీద్ పురియా అని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పేర్కొంది.ఈ సమయంలో రెండు తుపాకులతో పాటు "2020 నుండి భావు గ్యాంగ్" అనే టెక్ట్స్ ఉన్న ఈ పోస్ట్ లో, అక్రమ బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహిస్తున్నందున యూట్యూబర్ ఇంటిపై దాడి జరిగిందని పేర్కొంది. సోషల్ మీడియాలో అతడి లాంటి చీడపురుగులకు ఇదొక హెచ్చరిక అని, ఈ యాప్స్ ప్రమోట్ చేస్తే ఏ క్షణమైనా బుల్లెట్ దిగొచ్చని హెచ్చరిక జారీ చేసింది!

# మన అనుకుంటే ముంచేశారే.. ఎన్నికల కమిషన్ పై వైసీపీ రుసరుస



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై వైసీపీ తీవ్ర తర్జనభర్జన పడుతోంది. తమ పెట్టని కోటలకు బీటలు వారడం, ప్రధానంగా ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లభించకపోవడంతో ఘోర ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చిందని వైసీపీ భావిస్తోందని అంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్నికల కమిషన్ వాటిని అడ్డుకుంటుందని, పోలింగు రోజు తమకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వైసీపీ ఆశించిందని చెబుతున్నారు. అయితే వైసీసీ ఆలోచనలను పూర్తి విరుద్ధంగా పరిస్థితులు నెలకొనడంతో ఘోర ఓటమి ఎదురైందని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ ఘోర ఓటమికి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు ఒక కారణమైతే ఎన్నికల కమిషన్ నుంచి ఆశించిన సాయం అందలేదని రగిలిపోతున్నారు. తాము కోరి తెచ్చుకున్న కమిషన్ ఇలా వ్యవహరించడమేంటని అంతర్గతంగా కుమిలిపోతున్నారని అంటున్నారు.

ప్రస్తుతం ఏపీ ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్ని వ్యవహరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నీలం సాహ్ని రిటైర్ అయ్యాక ఎన్నికల కమిషనర్ అయ్యారు. అంతవరకు ఉన్న ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ తో వైసీపీ తీవ్రంగా విసిగిపోవడంతో తాము చెప్పినట్లు పనిచేసే అధికారి కమిషన్ గా ఉండాలని కోరుకుందని నీలం సాహ్నిని నియమించారని అంటున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తాము చెప్పినట్లు విన్న కమిషన్ ఇప్పుడు ఆ స్థాయిలో సహకరించడం లేదని వైసీసీ నేతలు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలను ఉదాహరణగా చెబుతున్నారు. ఈ రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని తాము ఆధారాలతో ఫిర్యాదు చేసినా కమిషన్ పట్టించుకోలేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కమిషన్ చేష్టలుడిగి చూడటం వల్ల అధికార పార్టీ నేతలు మరింతగా రెచ్చిపోయారని వైసీపీ నేతలు రగిలిపోతున్నారు. తాము ఏరికోరి తెచ్చుకున్న ఎన్నికల కమిషన్ ఇలా వ్యవహరిస్తారని అనుకోలేదని గుంటూరు జిల్లాకు చెందిన ఓ నేత బహిరంగ వ్యాఖ్యలు చేయడం విశేషంగా చెబుతున్నారు.తాము ఒకటి ఆశిస్తే, అందుకు విరుద్ధంగా పరిస్థితులు మారిపోవడం, ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లేకపోవడంతో చట్టబద్ధంగా పోరాడాలని వైసీపీ భావిస్తోంది. ముందుగా హైకోర్టులో ఎన్నికలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రీపోలింగుకు ఆదేశించాలని పిటిషన్ వేసింది. అయితే ఎన్నికల కమిషన్ విధుల్లో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. దీంతో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల కౌంటింగ్ కూడా పూర్తయి ఫలితాలను ప్రకటించారు. మాజీ సీఎం జగన్ స్వస్థలంలో ఎదురైన ఓటమితో తీవ్రంగా కుంగిపోతున్న వైసీపీ.. అధికార పార్టీ అక్రమాలు చేసిందని ఆరోపిస్తూ అసలు సజావుగా ఎన్నికలు జరగలేదని అంటోంది. తమ వాదనకు మద్దతుగా ఎన్నికల కమిషన్ నుంచి పోలింగ్ నాటి వీడియో క్లిప్పులు ఇవ్వాలని దరఖాస్తు చేసిందని చెబుతున్నారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పక్క మండలాలు, నియోజకవర్గాలకు చెందిన వారు వచ్చి స్థానికుల పేరుతో ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి సంబంధించి కొన్ని ఫొటోలు, వీడియోలు విడుదల చేసింది. అయితే వీటిని మార్ఫింగ్ చేశారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదే సమయంలో మాజీ మంత్రి అంబటి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఓ వీడియోను టీడీపీ ప్రస్తావిస్తోంది. పశ్చిమబెంగాల్ వీడియోను తీసుకువచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపణలను తిప్పికొడుతోంది. అయితే తమ వాదన కరెక్ట్ అని నిరూపించుకోడానికి ఎన్నికల కమిషన్ రికార్డు చేసిన సమాచారం తెప్పించుకోవడం ఒకటే మార్గమని భావించిన వైసీపీ.. పోలింగుకు సంబంధించి సమగ్ర వివరాలు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు చెబుతున్నారు.పోలింగు జరుగుతున్నప్పుడు నమోదు చేసిన వెబ్ కాస్టింగు సమాచారంతోపాటు పోలింగ్ కేంద్రాల వెలుపల సీసీ కెమెరా రికార్డింగులు, పోలింగ్ అధికారి నమోదుచేసిన డైరీ, ఏజెంట్ల వివరాలు, ఫామ్-12, ఫామ్-32 వంటివాటిని ఇవ్వాలని కోరుతోంది. అయితే వైసీపీ ఇలా అడగడాన్ని గొంతెమ్మ కోర్కెలుగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని, ఎక్కడైనా అల్లర్లు, మూకదాడులు జరిగితే మీడియాలో వచ్చేది కదా? అంటూ టీడీపీ ప్రశ్నిస్తోంది. వైసీపీకి సొంత మీడియా ఉన్నా, ఎక్కడా అల్లర్లు, అక్రమాలు జరిగినట్లు రికార్డు కాలేదని, ఎన్నికల కమిషన్ వీడియోల్లో కూడా ఇదే కనిపిస్తోందని అంటున్నారు. అయితే తమ ఓటమిని అంగీకరించని వైసీపీ, ఎన్నికల కమిషన్ నుంచి తీసుకున్న సమాచారంతో ఏం చేయనుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# సోమవారం ద్వై, శుక్రవారం త్రై.. ఈసారి కాకపోతే పరిస్థితి?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ – రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవిరామంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ఇప్పటికే అలాస్కాలో భేటీ అయ్యారు. అనంతరం సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశం అంశం తెరపైకి వచ్చింది.

అవును... ఉక్రెయిన్ – రష్యా యుద్ధం ఆగాలని అటు అగ్రరాజ్యంతో పాటు ఇటు యూరోపియన్ కంట్రీలు బలంగా కోరుకుంటున్నాయి. ఈ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సోమవారం ట్రంప్ తో భేటీ అవ్వనున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ భేటీ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సమయంలో... ఫిన్ లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ లేదా నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే జెలెన్ స్కీతో పాటు రావచ్చని పొలిటికో నివేదించింది. స్టబ్, రుట్టే ఇద్దరూ ట్రంప్ తో సత్సంబంధాలను కొనసాగిస్తూ దౌత్యపరమైన బఫర్ లుగా వ్యవహరిస్తారు. ఈ సమయంలో ట్రంప్ – జెలెన్ స్కీల మధ్య ఎలాంటి ఘర్షణ జరగకుండా నిరోధించడం వీరి పని అని అంటున్నారు.

**త్వరలో త్రైపాక్షిక భేటీ!:**

అటు పుతిన్ తో భేటీ ముగిసిన అనంతరం సోమవారం జెలెన్ స్కీతోనూ చర్చలు జరగనున్న నేపథ్యంలో... త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం గురించి ట్రంప్ జెలెన్ స్కీ ఫోన్ లో మాట్లాడుకొన్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశాన్ని ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నట్లు ఆ దేశ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని పుతిన్ తో సమావేశం అనంతరం ట్రంప్ యూరోపియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం.

ఇదే విషయంపై జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. సోమవారం ట్రంప్, జెలెన్ స్కీల మధ్య సమావేశం జరిగిన అనంతరం ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక సమావేశాం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

కాగా.. ఉక్రెయిన్ తో యుద్ధం గురించి ఇటీవల అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్ లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఎలాంటి ఒప్పంద ఫలితమూ రాలేదు కానీ... చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. సమావేశం గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్ స్కీ చేతుల్లోనే ఉందని అన్నారు.

# షాకింగ్... మ్యూజిక్ సిస్టంలో బాంబు... ప్రేమించిన మహిళ భర్తకు గిఫ్ట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** కాలేజీ రోజుల్లో ఓ వ్యక్తి, ఒక అమ్మాయిని ప్రేమించాడు.. అయితే, అది కాస్తా వన్ సైడ్ లవ్ గానే మిగిలిపోయింది. ఈ క్రమంలో సదరు యువతికి ఇటీవల వివాహం జరిగింది. ఈ సమయంలో తాను ప్రేమించినామె భర్తను ఎలాగైనా అంతమొందించాలని నిందితుడు కుట్రపన్నాడు. అందుకు అతడు ఎంచుకున్న దారి.. మ్యూజిక్ సిస్టంలో స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, ఆ మహిళ భర్తకు బహుమతిగా పంపడమే.అవును... ఛత్తీస్ గఢ్ కు చెందిన 20 ఏళ్ల ఎలక్ట్రీషియన్.. మ్యూజిక్ సిస్టమ్ స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, తాను ప్రేమించిన మహిళ భర్తకు బహుమతిగా పంపాడని పోలీసులు ఆదివారం తెలిపారు. నిందితుడు ఆన్ లైన్ ట్యుటోరియల్స్ ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేసి, ప్లగిన్ చేసినప్పుడు పేలిపోయేలా దానిని రూపొందించాడని తెలిపారు. అతని గూగుల్ హిస్టరీ ఈ విషయాన్ని బహిర్గతం చేసిందని అన్నారు.

దీంతొ... ఈ కేసులో ప్రధాన నిందితుడు వినయ్ వర్మతో పాటు మరో ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఖైరాఘర్ – చుయిఖాదన్ – గండాయ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) లక్ష్య శర్మ తెలిపారు. మిగిలినవారు... పరమేశ్వర్ వర్మ (25), గోపాల్ వర్మ (22), ఘసిరామ్ వర్మ (46), దిలీప్ ధీమార్ (38), గోపాల్ ఖేల్వార్, ఖిలేష్ వర్మ (19)గా వెల్లడించారు.మూడు, నాలుగు రోజుల క్రితం నకిలీ ఇండియా పోస్ట్ లోగోతో అందంగా గిఫ్ట్ ప్యాక్ చేయబడిన అనుమానాస్పద పార్శిల్ డెలివరీ చేయబడినప్పుడు ఈ కుట్ర వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆ పార్శిల్ అఫ్సర్ ఖాన్ పేరు మీద వచ్చిందని.. ఆయనను లక్ష్యంగా చేసుకునే పంపించారని.. అయితే ఆ పార్శిల్ అనుమానాస్పదంగా ఉందని గుర్తించిన ఖాన్ వెంటనే పోలీసులకు సమాచారం అందించాడని తెలిపారు.ఈ సమయంలో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్ ఆ ప్యాకింగ్ ని పరిశీలించగా... కొత్త స్పీకర్ లోపల సుమారు 2 కిలోల ఐఈడీని దాచిపెట్టినట్లు కనుగొన్నట్లు ఎస్పీ తెలిపారు. ఆ ఐఈడీకి కరెంట్ సప్లై అవ్వగానే పేలిపోయేలా అది రూపొందించబడిందని తేలిందని తెలిపారు. ఇందులో జెలటిన్ స్టిక్స్ ను ప్రాథమిక పేలుడు పదార్థంగా ఉపయోగించారని వెల్లడించారు.

వాస్తవానికి ఎలక్ట్రీషియన్ అయిన వర్మ.. స్పీకర్ ను కొనుగోలు చేసి ఆన్ లైన్ ట్యుటోరియల్ లను ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేశాడని.. అతని మొబైల్ ఫోన్ లోని గూగుల్ హిస్టరీలో "పోలీసులకు దొరక్కుండా బాంబుతో ఒక వ్యక్తిని చంపడం ఎలా? " అనే విషయం సెర్చ్ చేసినట్లు ఉందని ఎస్పీ శర్మ తెలిపారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్..! ఒక్కసారిగా ఉలిక్కిపడిన హైదరాబాద్



**హైదరాబాద్ పెన్ పవర్:** భాగ్యనగరంలో మైనర్ల అక్రమ రవాణా ముఠాల దారుణాలు మరోసారి బయటపడ్డాయి. బంగ్లాదేశ్‌కు చెందిన 15 ఏళ్ల బాలిక ఆరు నెలలుగా దళారుల చెరలో మగ్గుతున్నది. చివరికి ధైర్యం చేసి బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లోకి చేరి తన వేదనను వెల్లడించింది.

**మాయమాటలతో వలలోకి**

ఢాకాకు చెందిన రూపా అనే మహిళ పర్యటన పేరుతో భారత్‌కి తీసుకెళ్తానని నమ్మబలికిందని బాలిక పోలీసులకు తెలిపింది. బోటులో సరిహద్దు దాటి, రైలు మార్గంలో హైదరాబాద్ చేరుకున్న తరువాత ఆమెను 20 వేలకు అమ్మేశారు. దీంతో బాధితురాలు బలవంతంగా వ్యభిచార కూపంలోకి నెట్టబడింది.

**హోటళ్లలో బలవంతం**

దళారులు హోటళ్లలో కస్టమర్లకు దగ్గరకు తీసుకెళ్లేవారని బాలిక చెప్పింది. మహమ్మద్ సమీర్ అనే వ్యక్తి తరచూ తనను కస్టమర్ల దగ్గరికి తీసుకెళ్లేవాడని వివరించింది. ఒక సందర్భంలో పోలీస్‌స్టేషన్ కనిపించగానే పరుగెత్తి లోపలికి చేరి సహాయం కోరిందని వివరించింది.

**బాలిక ధైర్యం.. ముఠా ఆగడాలు బహిర్గతం**

చెల్లుబాటు అయ్యే పత్రాలు లేవనే భయంతో ఇంతకాలం నోరెత్తలేదని, జైలుకు పంపుతారేమోనని కలవరపడ్డానని బాలిక పేర్కొంది. కానీ చివరికి చేసిన ప్రయత్నం ముఠా ఆకృత్యాలను బట్టబయలు చేసింది.

**తల్లిదండ్రుల అన్వేషణలో పోలీసులు**

బంగ్లాదేశ్‌లో ఆమె తల్లిదండ్రులను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ లో ఇటీవలి కాలంలో మైనర్ల అక్రమ రవాణా విపరీతంగా పెరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**పెరుగుతున్న ముప్పు**

రాజ్యసభలో సమర్పించిన గణాంకాల ప్రకారం, ఇటీవల 1,301 మంది మైనర్లు హైదరాబాద్ లో అక్రమ రవాణాకు గురయ్యారు. నకిలీ గుర్తింపులతో బంగ్లాదేశ్ నుంచి వలసలు జరుగుతున్నాయని అధికారులు ధృవీకరించారు. అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక దాడులు జరుగుతున్నా ఈ ముఠాలు నియంత్రణలోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**కఠిన చర్యలే మార్గం**

ఈ ఘటన మరోసారి చాటింది. మైనర్ల రక్షణ కోసం కఠిన పర్యవేక్షణ, ప్రజల సహకారం, అంతర్జాతీయ సమన్వయం అత్యవసరమని రూడీ చేసింది.

**బాధితులకు అండగా నిలిస్తేనే..**

15ఏళ్ల బాలిక చేసిన ధైర్యానికి పోలీసులు అండగా నిలిచారు. ఇలా మోసపోయిన బాలికలకు సమాజం కూడా భరోసా ఇచ్చినప్పుడు మానవ అక్రమ రవాణా ముఠాల నుంచి బయటపడతారు. బాలికల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మాయమాటలతో మోసగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే హ్యూమన్ ట్రాఫికింగ్ ను నిర్మూలించవచ్చు.

# ఆసియా కప్‌కు పాకిస్తాన్ జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్లామాబాద్: ఆసియా కప్ 2025 కోసం పాకిస్థాన్ తమ జట్టును ప్రకటించింది. మొత్తం 16 మందితో కూడిన స్క్వాడ్?ను అనౌన్స్ చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. స్టార్ ప్లేయర్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్?లకు ఊహించని షాక్ ఇచ్చింది. ఈ ఇద్దరిని ఆసియా కప్ కోసం ఎంపిక చేయకుండా మొండిచేయి చూపించింది. తద్వారా పాకిస్థాన్ క్రికెట్లో గ్రేట్ ప్లేయర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన బాబర్ అజామ్ 8 సంవత్సరాల తర్వాత తొలిసారి జట్టుకు దూరమయ్యాడు. పాక్ స్టార్ ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్?కు కూడా ఆసియా కప్ జట్టు నుంచి ఉద్వాసన పలికింది పీసీబీ. గతకొంత కాలంగా ఫామ్?లేమితో ఇబ్బంది పడుతుండటంతోనే ఈ ఇద్దరూ సీనియర్లను పక్కకు పెట్టినట్లు పీసీబీ స్పష్టం చేసింది. యంగ్ ప్లేయర్ సల్మాన్ అలీ అఘాకు జట్టు పగ్గాలు అప్పగించింది. ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ, ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. కాగా.. 2025, సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు దుబాయ్, అబుదాబి వేదికగా ఆసియా కప్ 2025 ఎడిషన్ జరగనుంది. ఈ సారి టీ20 ఫార్మాట్?లో జరగనున్న ఆసియా కప్?లోపాకిస్తాన్, ఇండియా, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ ఏలో తలపడనున్నాయి. ఈ టోర్నీలో పాకిస్తాన్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 12న ఒమన్‌తో ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులు పాకిస్థాన్, భారత్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్సే కాకుండా యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్నారు. అయితే, ఆసియా కప్?లో భారత్ పాక్ ఆడనున్న మ్యాచ్?పై సందిగ్ధం నెలకొంది. ఇటీవల భారత్ పాకిస్థాన్ మధ్య చోటు చేసుకున్న సైనిక ఘర్షణల వల్ల భారత్ ఈ మ్యాచును బైకాట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే మాత్రం క్రికెట్ ప్రియులకు తీవ్ర నిరాశ అనే చెప్పవచ్చు. ఆసియా కప్ 2025 పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ అఘా (కెప్టెన్),
అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ , ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ వహెర్జ్, మొహమ్మద్ వాహెర్జ్ (వికెట్, మొహమ్మద్ వాహెర్జ్), సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ ఆఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

# బుమ్రా, షమీల వారసుల వేట... 22 మంది కుర్రాళ్లకు బీసీసీఐ ప్రత్యేక శిక్షణ!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలకు వారసులుగా నిలిచే తర్వాతి తరం ఫాస్ట్ బౌలర్లను సిద్ధం చేసేందుకు బీసీసీఐ నడుం బిగించింది. ఈ దిశగా కీలక అడుగు వేస్తూ, దేశవాళీ సీజన్ ప్రారంభానికి ముందు యువ పేసర్ల కోసం బెంగళూరులో ఒక ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది.ఐబెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) వేదికగా జరిగిన ఈ ఫాస్ట్ బౌలింగ్ డెవలప్‌మెంట్ క్యాంపులో మొత్తం 22 మంది బౌలర్లు పాల్గొన్నారు. వీరిలో ప్రత్యేకంగా గుర్తించిన 14 మంది పేసర్లతో పాటు, అండర్-19 జట్టుకు చెందిన 8 మంది యువ ఆటగాళ్లు ఉన్నారు. జాతీయ క్రికెట్ అకాడమీ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలే మార్గదర్శకత్వంలో ఈ శిబిరం జరిగింది. బౌలర్ల ఫిట్‌నెస్‌ను అంచనా వేయడంతో పాటు, వారి నైపుణ్యాలు, వ్యూహాత్మక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు బీసీసీఐ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొంది.
ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో టెస్టు అరంగేట్రం చేసిన అన్షుల్ కాంబోజ్‌తో పాటు, ఐపీఎల్‌లో సత్తా చాటిన హర్షిత్ రాణా ఈ శిబిరంలో కఠోర సాధన చేస్తూ కనిపించారు. వీరితో పాటు సిమర్‌జీత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, సూర్యాంశ్ షెడ్గే వంటి పలువురు యువ ఆటగాళ్లు ఈ క్యాంపులో పాల్గొన్నారు. ఆసక్తికరంగా, శ్రేయస్ అయ్యర్, సుయాశ్ శర్మ కూడా సీఓఈలో ఫిట్‌నెస్ పరీక్షల కోసం హాజరయ్యారు. విజయ్‌కుమార్ వైశాఖ్, ఖలీల్ అహ్మద్, యశ్ ఠాకూర్, రాజ్ బావా కూడా ఈ క్యాంపులో భాగమైనట్లు సమాచారం. ఆగస్టు 28 నుంచి దులీప్ ట్రోఫీతో దేశవాళీ 2025/26 సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో, భవిష్యత్తులో అంతర్జాతీయ టోర్నమెంట్లలో సీనియర్ బౌలర్లపై భారం తగ్గించేలా బలమైన పేస్ దళాన్ని తయారు చేయడమే లక్ష్యంగా బీసీసీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

# డెవాల్డ్ బ్రెవిస్ వివాదంపై ఎట్టకేలకు మౌనం వీడిన అశ్విన్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత వెటరన్ స్పిన్నర్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇటీవల క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారాన్నే రేపాయి. ఐపీఎల్ 2025 సీజన్‌కు గాను దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌ను సీఎస్‌కే తీసుకోవడంపై ఆయన చేసిన కామెంట్స్ వివాదాస్పదం కావడంతో, అశ్విన్ స్వయంగా దీనిపై వివరణ ఇచ్చాడు. గాయపడిన ఆటగాడి స్థానంలో బ్రెవిస్‌ను జట్టులోకి తీసుకునేందుకు సీఎస్‌కే 'కొంచెం అదనంగా' చెల్లించి ఉండొచ్చని అశ్విన్ తన యూట్యూబ్ చానెల్‌లో వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీయడంతో, ఆయన మరో వీడియోలో దీనిపై స్పష్టతనిచ్చాడు. "ఈ రోజుల్లో నిజాలు చెప్పినా వాటికి వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది" అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ఆటగాడిది గానీ, ఫ్రాంచైజీది గానీ ఎలాంటి తప్పు లేదని అశ్విన్ స్పష్టం చేశాడు. "ఏదైనా ఫ్రాంచైజీకి ఓ ఆటగాడు అవసరమైతే, వారు ఆటగాడితో లేదా అతని ఏజెంట్‌తో మాట్లాడి బీసీసీఐకి తెలియజేస్తారు. ఐపీఎల్ పాలకమండలి ఆమోదం తెలిపిన తర్వాతే ఆటగాడు జట్టులోకి వస్తాడు. ఈ ప్రక్రియలో ఏదైనా తప్పు జరిగి ఉంటే, ఐపీఎల్ అసలు అనుమతి ఇచ్చేదే కాదు" అని ఆయన వివరించాడు.
గతంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కూడా విధ్వంసకర ఆటగాడు క్రిస్ గేల్‌ను ఇలాగే రీప్లేస్‌మెంట్‌గా తీసుకుందని, ఆ తర్వాత అతడు సూపర్ స్టార్ అయ్యాడని అశ్విన్ గుర్తుచేశాడు. "గాయపడిన ఆటగాళ్ల స్థానంలో కొత్తవారిని తీసుకోవడం ఐపీఎల్‌లో సాధారణమే. నా అసలు ఉద్దేశం బ్రెవిస్ ఎంత అద్భుతంగా ఆడుతున్నాడో చెప్పడమే కానీ, వివాదం సృష్టించడం కాదు" అని తెలిపాడు. ఈ రోజుల్లో పూర్తి వీడియోలు చూడకుండా చిన్న చిన్న క్లిప్పులు, హెడ్‌లైన్లు చూసి తప్పుడు అభిప్రాయాలకు వస్తున్నారని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు. "డెవాల్డ్ బ్రెవిస్ ఒక అద్భుతమైన ఆటగాడు. అతడి రూపంలో చెన్నైకి ఒక బంగారం దొరికింది. అతడిని ఎంపిక చేసిన వారి నిర్ణయం చాలా సరైనది" అని ప్రశంసించాడు.ం

# ఆ నటికి థర్డ్ క్లాస్ లోనే ఉప్పెనొచ్చిపోయింది!



మోనికా వైబ్‌లో కృతి శెట్టి



నిధి అగర్వాల్ ఎర్రటి చీరలో మెరిసి పోయింది

క్రష్ లేని హీరోయిన్ ఉండదు. స్టార్ హీరోలపై నవతరం భామల క్రష్ ఎప్పటికప్పుడు రివీల్ చేస్తూనే ఉంటా రు. సినిమాల్లోకి రాకముందే? స్కూల్.... కాలేజ్...జాబ్ చేస్తోన్న సమయంలోనూ భామా మణుల క్రష్ విష యాలు ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత హీరోలపై క్రష్‌ని అంతే ఓపెన్ అవుతుంటారు. తాజాగా కృతిశెట్టి క్రష్ గురించి రివీల్ చేసింది. బేబమ్మకు ఏ హీరోపై క్రష్ లేదు కానీ ..స్కూల్లో ఉన్న సమయంలో స్నేహితుడి స్నేహితుడిపై మాత్రం క్రష్ ఉండేదని తెలిపింది.

**క్రష్ లేని హీరోయిన్:**

స్కూల్ అంటే హైస్కూల్ కూడా కాదు. ఎలిమెంట్రీ స్కూల్ క్రష్ ఇది. మూడవ తరగతి చదువుతోన్న సమ యంలో ఉన్న క్రష్ ఇది. తొలిసారి అబ్బాయిపై క్రష్ అన్నది ఉప్పొనొచ్చినట్లు వచ్చి పోయిందని తెలిపింది. ఆ తర్వాత ఎవరి మీద ఎలాంటి క్రష్ లేదని తెలిపింది. స్కూల్..కాలేజ్..సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఎవరైనా? అంటే ఛాన్సే లేదని తేల్చేసింది. అంటే బేబమ్మకు ఏ హీరోపైనా క్రష్ లేదని క్లియర్ చెప్పినట్లు. ఇక ఈ కన్నడిగి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.

**అంచనాలు తారుమారు:**

టాలీవుడ్ కి తారా జువ్వలా దూసుకొచ్చినా? కెరీర్ ని మాత్రం సక్సస్ ఫుల్ గా కొనసాగించ లేకపోయింది. %-%ఉప్పెన%-% తో మెరిసినా ఆసక్సెస్ ని సరిగ్గా ట్రాక్ ఎక్కించలేకపోయింది. అవకాశాలొచ్చినా? అమ్మడికి సక్సస్ రూపంలో అదృష్టం కలిసి రాలేదు. కృతి అందం..అభినయానికి పెద్ద స్టార్ అవుతుందనుకున్న వారి అంచనాలు తల్లకిందులయ్యాయి. ప్రస్తుతం కృతి కోలీవుడ్ లో కెరీర్ ని నెట్టికొస్తుంది. అక్కడ మాత్రం మంచి అవకాశాలే అందుకుంటుంది. కార్తీ హీరోగా నటిస్తోన్న %-%వా వత్తైయార్%-% లో నటిస్తోంది.

**టాలీవుడ్ కి టచ్ లో:**



ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అలాగే నయనతార ప్రొడక్షన్ హౌపస్ లో తెరకెక్కుతోన్న 'లవ్ ఇన్సురెన్స్ కంపెనీ' లో నటిస్తోంది. ఇందులో ప్రదీప్ రంగనాథ్ హీరో. అన్ని పనులు పూర్తి చేసుకుని సెప్టెంబర్ లో రిలీజ్ కానుందీ చిత్రం. అలాగే 'జెన్నీ' అనే మరో చిత్రం లోనూ నటిస్తోంది. ఈ రెండు సినిమాలపై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. సక్సస్ తో కోలీవుడ్ లో స్ట్రాంగ్ గా నిలబడాలని చూస్తోంది. అక్కడ విజయాలతో టాలీవుడ్ లోనూ కంబ్యాక్ అవ్వాలని చూస్తోంది. ఇక్కడ అవకాశాలు వదిలేయలేదు. పాత పరిచయాలతో కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com